క్లుప్తంగా

మహనీయులకు నివాళి


నివాళి అర్పిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలో వివేకానంద, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం బీఆర్‌ఎస్‌ నాయకులు నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. బొమ్మగాని అనిల్‌, తాటికొండ శంకర్‌, గుర్రం లక్ష్మిమల్లు, నీలం శ్రీనివాస్‌, మాజీ ఎంపీటీసీ కోలేటి శేఖర్‌, పొన్నం రాజేశ్వరి, సురేశ్‌ పాల్గొన్నారు.

ఎంపీటీసీకి సన్మానం


శరణ్యను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్‌ శ్రేణులు

రామగుండం: రాయదండి ఎంపీటీసీ కొలిపాక శరణ్య పదవీకాలం గురువారంతో ముగియడంతో బీఆర్‌ఎస్‌ శ్రేణులు ఆమె స్వగృహంలో సన్మానించారు.

హైమాస్ట్‌ లైట్ల ఏర్పాటుకు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న మాజీ ఉపసర్పంచు నాగరాజు, జెడ్పీటీసీ గంటరాములుయాదవ్‌

ఓదెల: మండలంలోని హరిపురంలో సౌకర్యార్థం జెడ్పీటీసీ గంట రాములుయాదవ్‌ మంజూరు చేసిన రూ2.54లక్షల వ్యయంతో హైమాస్ట్‌ లైట్లు ఏర్పాటుకు మాజీ ఉపసర్పంచు గ్యారవేని నాగరాజు గురువారం భూమిపూజ చేశారు. నిధులు మంజూరు చేసిన జెడ్పీటీసీ గంట రాములుయాదవ్‌కు మాజీ ఉపసర్పంచు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. తుమ్మల లక్ష్మయ్య, మారబోయిన పర్వతాలు, మాకోటి ఓదెలు, పాలకుర్తి రమేశ్‌, కాసారపు బిక్షపతి, బేరం రాజయ్య, మాటూరి రవి, గాజుల శివశంకర్‌, గుండేటి శంకర్‌, మల్లయ్య, గందం రాంరాజు పాల్గొన్నారు.

అనఘాష్టమి వ్రతం వేడుకలు



సుల్తానాబాద్‌: పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో గురువారం అనఘాష్టమి, అనఘాదేవి దత్తా వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దంపతులతో పూజారి వేణుగోపాల్‌శర్మ పూజ చేయించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్‌, యంసాని లావణ్య, సంపత్‌ దంపతులు పాల్గొన్నారు.

వనమహోత్సవం


నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న జెడ్పీటీసీ

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడాలని జెడ్పీటీసీ రామ్మూర్తి కోరారు. రోడ్లకి ఇరువైపులా, ఖాళీస్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఎంపీవో సుదర్శన్‌, మేనేజర్‌ మధుకర్‌, జెఈ రాజయ్య, కార్యదర్శి రాధ, టీఏ వెంకటేశ్‌, ఎఫ్‌ఏ సమ్మయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌ తోటల పరిశీలన

ఎలిగేడు: మండలంలోని శివపల్లి గ్రామంలోని జూనేని శ్యాంసుందర్‌, అర్షనపల్లి రాధారాణి ఆయిల్‌పామ్‌ తోటలను గురువారం మండల వ్యవసాయశాఖ అధికారి ఎం.ఉమాపతి పరిశీలించారు. ఆయిల్‌పామ్‌లో సాగుపై సలహాలు, సూచనలు చేశారు. మండల కేంద్రంలో ఎరువుల షాపులను తనిఖీ చేసి స్టాకు వివరాలను నమోదు చేసుకున్నారు.

తబితా ఆశ్రమానికి కుర్చీలు అందజేత

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్‌ మాస్టర్‌ పొద్దుటూరి వేణుగోపాల్‌రెడ్డి–వినోద దంపతుల కుమారుడు సంకీర్త్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని తబితా ఆశ్రమానికి పిల్లల సౌకర్యార్థం చిన్న కుర్చీలను అందజేశారు. స్థానిక కార్పొరేటర్‌ కన్నూరి సతీశ్‌కుమార్‌, అంగన్‌వాడీ టీచర్‌ శ్రీదేవి, కుమారస్వామి, సదానందం ఉన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ భూముల చదును


2022-23లో మొక్కలు నాటుతున్న కూలీలు


ప్రస్తుతం హరితహారం మొక్కలు తొలగించి భూమిని చదును చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

- హరితహారం మొక్కలు తొలగించి భూములను చదును చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు
- పట్టించుకోని అధికారులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, ఆకెనపల్లి, ఎగ్లాస్‌పూర్‌, పొట్యాల, విసంపేట, మద్దిర్యాల గ్రామాల శివారులోని వందలాది ఎకరాల ప్రభుత్వ, ఫారెస్టు భూములను గుర్తు తెలియని వ్యక్తులు యథేచ్ఛగా చదును చేస్తున్నారు. కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను యథేచ్ఛగా దున్నుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టిసారించడం లేదని స్థానికంగా ఆరోపణలు వినవస్తున్నాయి. పొట్యాల గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలం సర్వే నంబర్‌ 363, 369లో సుమారు 80 ఎకరాల్లో హరితహారం పథకంలో భాగంగా రెండేళ్ల క్రితం 6,500 మొక్కలు నాటారు. గతేడాది చనిపోయిన మొక్కల స్థానంలో మరో వెయ్యి మొక్కలు నాటారు. కాగా ఒక్కో మొక్కను గుంత తవ్వి నాటేందుకు ఉపాధి కూలీకి రూ.37 చెల్లించారు. దీంతో పాటు ప్రతీ 2వేల మొక్కలకు ఒక ఉపాధి కూలీని నియమించి వాటి సంరక్షణ నిమిత్తం ప్రతీరోజు రూ.272 కూలీ చెల్లించారు. ప్రస్తుత ఏడాది వనమహోత్సవంలో భాగంగా మరో వెయ్యి మొక్కలు నాటేందుకు అధికారులు నివేదిక సిద్ధం చేసి స్థలాన్ని పరిశీలించే సరికి గుర్తు తెలియని వ్యక్తులు గతంలో నాటిన మొక్కలను పూర్తిగా తొలగించి చదును చేసి ఉంది. గతంలో నాటిన మొక్కలు, వాటికి చెల్లించిన కూలీ వేతనాలు వృథా అయ్యాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల్లో లెదర్‌ ఇండస్ట్రీ పార్క్‌ స్థాపించాలి


వినతిపత్రం అందజేస్తున్న మధు, తదితరులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని వందలాది ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూముల్లో దళితుల సంక్షేమాన్ని గుర్తించి మెగా లెదర్‌ ఇండస్ట్రియల్‌ పార్క్‌ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ జిల్లా సభ్యుడు, ఆలిండియా అంబేడ్కర్‌ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ బొంకూరి మధు కోరారు. గురువారం జాతీయ ఎస్సీ కమీషన్‌ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, గతంలో లింగాపూర్‌ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి కేటాయించి లెదర్‌ ఇండస్ట్రీ పార్క్‌ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయగా, తర్వాత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సదరు భూమి అన్యాక్రాంతం కావడంతో లెదర్‌ పార్క్‌ ఏర్పాటు మరుగునపడిందన్నారు. మండల పరిధిలోని రాజాపూర్‌, కుందనపల్లి శివారులో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో లెదర్‌ ఇండస్ట్రీకి చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. అలాగే అంతర్గాం బర్మా, శ్రీలంక, కాందీశీకుల భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఎస్సీల అభ్యున్నతికి పాటుపడతానని హామీ ఇచ్చారన్నారు.

రూల్‌ ఆఫ్‌ రిజర్వేషన్‌ను సమీక్షించాలి

గోదావరిఖని: సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ కార్మికుల రూల్‌ ఆఫ్‌ రిజర్వేషన్లు సమీక్షించాలని ఆసంఘం నాయకులు కోరారు. గురువారం సింగరేణి కాలరీస్‌ షెడ్యూల్డ్‌ క్యాస్ట్‌, షెడ్యూల్డ్‌ ట్రైబ్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ కమిషన్‌ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు యాట ఓదెలు, వర్కింగ్‌ ప్రసిండెంట్‌ గంగారపు లింగమూర్తి, ఆరెపెల్లి రాంచందర్‌, ఆకునూరి రాజశేఖర్‌, వడ్డపెల్లి తిరుపతి ఉన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు సన్మానం


సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

మంథని: పదవీకాలం పూర్తి చేసుకున్న జెడ్పీ చైర్మన్‌ పుట్ట మధు దంపతులను నియోజకవర్గ నాయకులు గురువారం సన్మానించారు. మంథని మండల మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధి


సన్మానిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్‌

ముత్తారం: ఐదేళ్ల పాలనలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారుల సమన్వయ సహకారంతోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్‌, జెడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అన్నారు. ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన ఎంపీటీసీల పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో లలిత, తహసీల్దార్‌ సుమన్‌ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారం ఉంటేనే అధికారులు మంచిగా పనిచేస్తారన్నారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్‌ ఎంపీపీ సుదాడి రవీందర్‌రావు, ఎంపీటీసీలు అల్లం తిరుపతి, దొడ్డ గీతారాణి, బియ్యని శ్యామల సదానందం, రాంగల్ల పోచమ్మ, కోఆప్షన్‌ సభ్యుడు అఖీమ్‌ను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీవో వేణుమాధవ్‌, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ


బహుమతి అందుకుంటున్న విద్యార్థులు


బహుమతి అందుకుంటున్న వైష్ణవి గీతాంజలి పాఠశాల విద్యార్థి

జ్యోతినగర్‌: సెమ్స్‌ ఒలింపియాడ్‌లో విశ్వభారతి హైస్కూల్‌ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌ రవీంద్ర భారతిలో బుధవారం రాత్రి సెమ్స్‌ ఆర్గనైజేషన్‌ నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం విశ్వభారతి విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి బహుమతులు అందుకున్నారు. విద్యాసంస్థల చైర్మన్‌ బందారపు యాదగిరిగౌడ్‌, హెడ్మాస్టర్‌ తిరుపతిగౌడ్‌, నోయల్‌ జోసెఫ్‌, ప్రిన్సిపాల్‌ ప్రవీణ్‌కుమార్‌ విద్యార్థులను అభినందించారు.

గోదావరిఖనిటౌన్‌: నేషనల్‌ ఒలింపియాడ్‌ సెమ్స్‌ టాలెంట్‌ టెస్ట్‌లో స్థానిక గీతాంజలి పాఠశాలకు చెందిన మొగురం వైష్ణవి జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు సాధించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో బహుమతి అందుకుంది. సెమ్స్‌ కన్వీనర్‌ అరుకాల రామచంద్రారెడ్డి, కోఆర్డినేటర్‌ ఎస్‌ఎన్‌ రెడ్డి, కడారి అనంతరెడ్డి, గీతాంజలి పాఠశాల నిర్వాహకుడు కంది రవీందర్‌రెడ్డి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

సింగరేణి పరిరక్షణకు ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసిరావాలి

సుల్తానాబాద్‌: ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలంటే సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ముందుకురావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్‌ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. సింగరేణిని పరిరక్షించుకునేందుకు, కార్మికులకు అండగా ఉండేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు కలిసి రావాలని కోరారు. 5న కలెక్టరేట్‌ ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు వైవీ రావు, సునీల్‌ కోరారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్‌: పట్టణంలోని శాంతినగర్‌ 2 సెక్షన్‌ పరిధిలో శుక్రవారం విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్‌ లైన్ల మరమ్మతు పనుల కారణంగా చందపల్లి ఈద్గాకాలనీ, అంబేద్కర్‌నగర్‌, కొంతంవాడ, గర్ల్స్‌ హైస్కూల్‌ ఏరియా, శాంతినగర్‌, బస్టాండ్‌, ఎఫ్‌సీఐ గోదాం, హనుమాన్‌నగర్‌ కాలనీల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

తుర్కలమద్దికుంటలో జిమ్‌ ప్రారంభం

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట ప్రైమరీ స్కూల్‌లో గురువారం జిమ్‌ను ప్రారంభించారు. మండల పరిషత్‌ నిధులతో ఏర్పాటు చేసినట్లు మాజీ వైస్‌ ఎంపీపీ ముత్యాల రాజయ్య తెలిపారు.

నేడు కలెక్టరేట్‌ ఎదుట ధర్నా

పెద్దపల్లిరూరల్‌: బొగ్గుగనుల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకుని సింగరేణి సంస్థకే బొగ్గుగనులను కేటాయించాలని సీపీఎం నాయకులు సీపెల్లి రవీందర్‌ డిమాండ్‌ చేశారు. కలెక్టరేట్‌ ఎదుట శుక్రవారం ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు.

7న జూలపల్లిలో రెజ్లింగ్‌ ఎంపిక పోటీలు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెజ్లింగ్‌ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు రెజ్లింగ్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు కొమ్ము సతీశ్‌ తెలిపారు. అండర్‌–23 రెజ్లింగ్‌ పురుషులు, మహిళలకు ఎంపిక పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

నేటి ధర్నాకు తరలిరావాలి

గోదావరిఖని: పెద్దపల్లిలోని కలెక్టరేట్‌ ఎదుట శుక్రవారం జరిగే భారీ ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఏఐటీయూసీ నాయకులు వైవీరావు కోరారు. ఓసీపీ–1లో గురువారం ఏర్పాటు చేసిన గేట్‌ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గుబ్లాకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాలో కార్మికులు పాల్గొనాలని కోరారు. నాయకులు రాంచందర్‌, ఎంఆర్‌సీరెడ్డి, వెంకటస్వామి, గంగాధర్‌, కొమురన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత

పెద్దపల్లిరూరల్‌: కుంటాల మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న వొకేషనల్‌ ఉపాధ్యాయుడు నవీన్‌ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. నవీన్‌ కుటుంబానికి సహచర ఉపాధ్యాయులంతా బాసటగా నిలిచారు. టీవీటీఏ యూనియన్‌ ఆధ్వర్యంలో గురువారం రూ.70వేల నగదు అందజేశారు. వొకేషనల్‌ టీచర్స్‌ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం శివ, సభ్యులు హరీశ్‌, మహేశ్‌, శిరీష, సౌమ్య, ప్రశాంత్‌, కిషోర్‌ సందీప్‌ ఉన్నారు.

ఆన్‌లైన్‌ వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లిరూరల్‌: ప్రస్తుతకాలంలో ఆన్‌లైన్‌ చెల్లింపులు జరిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని బసంత్‌నగర్‌ ఎస్సై స్వామి అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో గురువారం మైనార్టీ కాలేజీ విద్యార్థులకు సైబర్‌నేరాలు, ఆన్‌లైన్‌ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం అవగాహనకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఓదెల: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై జి.అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొత్కపల్లిలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్‌ ప్రోగ్రాం నిర్వహించారు.

విద్యాసంస్థల బంద్‌

కాల్వశ్రీరాంపూర్‌: కాల్వశ్రీరాంపూర్‌లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్‌ నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాగమల్ల సురేశ్‌, డీవైఎఫ్‌ఐ, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి: నీట్‌ ప్రశ్నాపత్రం లీకేజీని నిరసిస్తూ, లెఫ్ట్‌, కాంగ్రెస్‌ అనుబంధ విద్యార్థి సంఘాలు పాఠశాలల బంద్‌ నిర్వహించాయి. మండల కేంద్రంతో పాటు కాచాపూర్‌, తేలుకుంటలోని ప్రైవేటు పాఠశాలలు బంద్‌లో పాల్గొన్నాయి.

ట్రిపుల్‌ ఐటీకి ఎంపిక


సాదుల హారిక

సుల్తానాబాద్‌: పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌ విద్యార్థిని సాదుల హారిక బాసర ట్రిపుల్‌ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం రత్నాకర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో గురువారం హారికను అభినందించారు.

మోడల్‌ స్కూల్‌ విద్యార్థి..


అభినందిస్తున్న ప్రిన్సిపాల్‌

ధర్మారం: బాసర ట్రిపుల్‌ ఐటీకి ధర్మారం మండల కేంద్రంలోని మోడల్‌ స్కూల్‌ విద్యార్థి సందనవేని సాయిమాధవ్‌ ఎంపికయ్యాడు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్‌ మన్నె దీనా, ఉపాధ్యాయులు అభినందించారు. మాధవ్‌ పదోతరగతిలో 9.8 జీపీఏ సాధించి ట్రిబుల్‌ ఐటీలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్‌ తెలిపారు.

పెద్దమ్మతల్లి బోనాలు

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మండలం అందుగులపల్లిలో గురువారం పెద్దమ్మతల్లి బోనాల పండుగ జరుపుకున్నారు. బోనాలు నెత్తిన పెట్టుకుని ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు చెల్లించారు. సంఘం పెద్దలు గుండ లక్ష్మీనారాయణ, చీకటి చంద్రయ్య, తలారి సాగర్‌, సదయ్య, లక్ష్మణ్‌ ఉన్నారు.

మండలంలో వసతుల కల్పనకు పెద్దపీట


శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్‌, జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలో వసతుల కల్పనకు పెద్దపీట వేశామని ఎంపీపీ నూనేటి సంపత్‌ యాదవ్‌, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వెన్నంపల్లి, పెగడపల్లి గ్రామాల్లో గురువారం జిల్లా పరిషత్‌, మండల పరిషత్‌ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలంలో తమకు సహకరించిన ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎంఎల్‌సీ భానుప్రసాద్‌రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు దేవయ్య, నిర్మల పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు కార్డియాక్‌ స్క్రీనింగ్‌ క్యాంపు


క్యాంపు ప్రారంభిస్తున్న జీఎం సుధాకర్‌రావు

గోదావరిఖని: ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1 కాంట్రాక్టు కార్మికులకు కార్డియాక్‌ స్క్రీనింగ్‌ క్యాంప్‌ గురువారం నిర్వహించారు. క్యాంపును జీఎం ఎస్‌.సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు యాజమాన్యం తాజాగా నిర్ణయం తీసుకుందన్నారు. దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా కార్మికులకు వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించే దిశగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రాంచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, సీహెచ్‌.వెంకటరమణ, అధికారులు శేఖరబాబు, ఆర్‌.శ్రీనివాస్‌, ముప్పిడి రవీందర్‌రెడ్డి, ఉదయ్‌హరిజన్‌, డాక్టర్‌ కళ్యాణ్‌చక్రవర్తి, హెల్త్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ పద్మ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి



ధర్నా చేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

గోదావరిఖని: బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్‌ చేశారు. గురువారం ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఇక్కడ వేలాది కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తుందన్నారు. త్వరలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి బొగ్గు బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని కోరుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, సదానందం, వికాస్‌ కుమార్‌యాదవ్‌, అరేపల్లి శ్రీనివాస్‌, దేవులపల్లి రాజేందర్‌, బత్తుల పోచయ్య, మల్లికార్జున్‌, గడ్డం కృష్ణ, బ్రాంచ్‌ సెక్రెటరీలు నాగరాజు, బుర్ర జగన్మోహన్‌, నీరటి సాగర్‌, గుండేటి శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం నిలిపివేయాలి


వినతిపత్రం ఇస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

రామగిరి: కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపాలని, సింగరేణి సంస్థకే నేరుగా బ్లాక్‌లను కేటాయించాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ కోట రవీందర్‌రెడ్డి డిమాండ్‌ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని రద్దు చేయాలని ఆర్జీ–3 డివిజన్‌లో శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆర్జీ–3 జీఎం ఎన్‌.సుధాకర్‌రావు, ఏపీఏ ఎస్‌వోటూ జీఎం బి.సత్యనారాయణకు వినతిపత్రాలు అందజేశారు. బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జనక్‌ ప్రసాద్‌ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. సెంట్రల్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ నర్సింహారెడ్డి, నాయకులు మందల కొమురయ్య, బెల్లం శ్రీను, టి.రవి, మర్రి ఓదెలు, మల్లిక, లావణ్య, జ్యోతి, ప్రేమ్‌కుమార్‌, మడ్డి రాజ్‌కుమార్‌, పీ.వీ.గౌడ్‌, సురేశ్‌, సందెల కుమార్‌ పాల్గొన్నారు.

ఆర్జీ–2లో ఐఎన్‌టీయూసీ నాయకుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి బొగ్గుబ్లాకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఆర్జీ–2 జీఎం ఆఫీస్‌ ఎదుట ధర్నా నిర్వహించారు. జీఎం కార్యాలయం ఎదుట బైటాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణరెడ్డి, నాయకులు ఐరెడ్డి సంపత్‌రెడ్డి, భీముని సత్యనారాయణ, సీహెచ్‌ ప్రసాద్‌, సీహెచ్‌ కృష్ణ, చిలుముల అవినాష్‌, ప్యారేమియా, సైదులు, బర్ల రవీందర్‌, కర్క శ్రీనివాస్‌, వెంకట రాజం, మసూద్‌ అలీ, ఆరె.రమేశ్‌, ప్రవీణ్‌కుమార్‌, అనంతరాములు, సురేశ్‌, అనిల్‌, రవీందర్‌, జగదీష్‌, ఇటుక్యాల బాలయ్య, సంపత్‌ పాల్గొన్నారు.

వోల్వో డంప్‌ ట్రక్‌ ఆపరేటర్‌ ఉచిత శిక్షణ

గోదావరిఖని: వోల్వో డంప్‌ట్రక్‌ ఆపరేటర్‌ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్‌ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. పదో తరగతి పాసై, హెవీ గూడ్స్‌ వెహికల్‌ డ్రైవింగ్‌ లైసెన్స్‌ కలిగి, మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారికి వైద్య పరీక్షలు చేసి, శిక్షణ ఇస్తామన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల10లోగా స్థానిక జీఎం కార్యాలయంలో హాజరై దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

చలో కలెక్టరేట్‌ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: సీఐటీయూ ఆధ్వర్యంలో 5న నిర్వహించనున్న చలో కలెక్టరేట్‌ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ కేంద్ర కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి పిలుపునిచ్చారు. గురువారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తలు సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని కోల్‌బెల్ట్‌ ప్రాంత ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వానితో మాట్లాడి బొగ్గుగనుల వేలాన్ని ఆపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు భూమయ్య, లక్ష్మీనారాయణ, రవి, రామన్న, రాజు, లక్ష్మణ్‌, జయరాజు పాల్గొన్నారు.

జీడీకే–5 ఓసీపీలో వైద్య శిబిరం

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా జీడీకే–5 ఓసీపీలో కాంట్రాక్టు కార్మికులకు కార్డియాక్‌ స్క్రీనింగ్‌ క్యాంపు నిర్వహించారు. ఏరియా హాస్పిటల్‌ డాక్టర్లు, సిబ్బంది గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ శిబిరంలో పలువురికి పరీక్షలు నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి కె.చంద్రశేఖర్‌, మేనేజర్‌ అనిల్‌గబాలే, సేఫ్టీ అధికారి పానుగోటి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్‌ సమస్యలు పరిష్కరించండి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2ఏరియా సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సీఐటీయూ నాయకులు ఆర్జీ–2 డీజీఎం పర్సనల్‌ అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. రూ.లక్షలు ఖర్చు చేసి ఆర్వో ప్లాంట్లను నిర్మించారు. కానీ ప్లాంట్ల వద్ద కార్మికులు తాగునీరు పట్టుకునేలా రేకుల షెడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలోని ఆర్వో వాటర్‌ ప్లాంట్‌ వద్ద రేకుల షెడ్డుతో పాటు తాగునీటి కోసం బోరు వేయించాలని సీఐటీయూ ఆర్జీ–2 కార్యదర్శి ప్రవీణ్‌ కుమార్‌, నాయకులు వినయ్‌, వెంకన్న, సంపత్‌, రాంప్రసాద్‌ కోరారు.

డిమాండ్స్‌ డే జయప్రదం చేయండి

సుల్తానాబాద్‌: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహించనున్న 10న డిమాండ్స్‌ డే విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు కోరారు. మండల కేంద్రంలో గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కన్వీనర్‌ అంజయ్య, రైస్‌మిల్‌ ఆపరేటర్ల యూనియన్‌ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.